రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

అంబర్‌పేట: రక్తదానం ప్రాణదానంతో సమానమని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం బాగ్ అంబర్‌పేట డివిజన్ శ్రీనివాసనగర్‌లో ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకట్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. బీఆర్ఎస్ నాయకులు బి.వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భారత సేవాశ్రమ సేవలు అభినందనీయం

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



పేదలకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కవాడిగూడ: సామాజిక సేవలు అందించడంలో సాతంత్ర్యానికి పూర్వ నుంచే భారత సేవాశ్రమ సంఘం అగ్రభాగాన ఉంటుందని కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం లోయర్ ట్యాంక్ బండ్‌లోని భారతసేవా శ్రామ సంఘం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ అటల్‌బిహారీ జయంతిని పురస్కరించుకొని పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పేద ప్రజలను ఆదుకోవడంలో భారత సేవాశ్రమ సంఘం ఎనలేని కృషిచేస్తుందన్నారు. డిసెంబర్ 25వ తేదీన మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బీజేపీతో పాటు దేశంలో అనేక విద్యా సంస్థల తరుపున వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నాము అన్నారు. వాజ్‌పేయ్ స్ఫూర్తితో నీతివంతమైన, అవినీతి రహిత, సంవర్ధవంతమైన, ఆదర్శవంతమైన పాలనను ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. బీజేపీ సీనియర్ నాయకులు పూస రాజు, పరిమళ్‌కుమార్, సలంద్రి శ్రీనివాస్ యాదవ్, రమేష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధన, క్రీస్తు సువార్త ర్యాలీ



సువార్త ర్యాలీలో పాల్గొన్న క్రైస్తవులు

చిక్కడపల్లి: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గోల్కొండ క్రాస్ రోడ్డులోని బ్రదర్ భక్త సింగ్ స్థాపించిన హెబ్రోను చర్చి సొసైటీ ఆధ్వర్యంలో ఆరాధన అనంతరం క్రీస్తు సువార్త ర్యాలీ ఘనంగా నిర్వహించారు. దాదాపు 5 వేల మంది క్రైస్తవులు పాల్గొని సువార్తను చాటారు. అంతకుముందు పూణెకు చెందిన దైవ సేవకుడు చౌహన్ బైబిల్‌లోని వాక్యోపదేశం చేశారు. సువార్త ర్యాలీలో హెబ్రోన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రాగి వీరాచారి, దైవసేవకుడు బ్రదర్ జోసెఫ్ కురియన్, ఓబెద్ జాన్, వరుణ్, చర్చి విశ్వాసులు తదితరులు క్రైస్తవ సువార్త గీతాలను ఆలపిస్తూ బైబిల్‌లోని దైవసందేశాన్ని వినిపించారు. సువార్త ర్యాలీకి సహకరించిన తెలంగాణ ప్రభుత్వం చిక్కడపల్లి పోలీసులకు సొసైటీ ప్రధాన కార్యదర్శి వీరాచారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రతిభకు తగిన గుర్తింపు అవసరం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధ



ప్రతిభా పురస్కారాలను బహూకరిస్తున్న జస్టిస్ శ్రీసుధ

చిక్కడపల్లి: ప్రతి వ్యక్తి తన ప్రతిభకు తగిన గుర్తింపు కోరుకుంటారని సాంస్కృతిక సంస్థలు అలాంటి వారిని సత్కరించడం మంచి సంప్రదాయం అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీసుధ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగారాయ గానసభ ప్రధాన వేదికపై లలిత కళా స్రవంతి వార్షికోత్సవం నృత్య భరితంగా జరిగాయి. శ్రీ వారి పాదాలు నాట్య సంస్థ రమాదేవి శిష్యబృందం పద్మావతి శిష్య బృందంచే కూచిపూడి భరత నాట్య అంశాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ శ్రీ సుధ తెలుగు చానల్స్ రిపోర్టర్స్, వ్యాఖ్యాతలకు ప్రతిభా పురస్కారాలు బహూకరించారు. వీరిలో జి.సునీల్ (10టీవీ), సౌజన్య (ఎన్‌టీవీ), ఉదయశ్రీ (టీన్యూస్), అరుణ (10టీవీ), శ్రీదేవి (భారత్‌టుడే) తదితరులు ఉన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గతంలో వెండి తెరకు ప్రాధాన్యత ఉండేదన్నారు. ప్రస్తుతం బుల్లి తెరకు అదరణ పెరిగిందని వివరించారు. సంస్థ స్థాపకుడు గొర్తి దీక్షితులు స్వాగతం పలుకగా విశ్వేశ్వరరావు, శైలజ పురస్కారం బహూకరించారు.

రజక సంఘాలన్నీ ఏకతాటిపైకి రావాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఎమ్మెల్యే శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

హిమాయత్‌నగర్: రాష్ట్రంలోని రజకులు సంఘాలుగా విడిపోతే సమస్యలు పరిష్కారం కావని అందరూ ఒకే తాటిపై నిలబడితే సమస్యలు పరిష్కారం అవతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇప్పటికైనా రజక సంఘాలన్నీ విభేదాలను వీడి ఒకే సంఘంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో తెలంగాణ రజక (ధోబీ) అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వీర్లపల్లి శంకర్ అభినందన సభ నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్‌ను శాలువా, పూలబొకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ, ఎం.అంజయ్యల పోరాటాల స్ఫూర్తిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రజకాభివృద్ధి సంస్థ జాతీయ అధ్యకుడు పొన్నాల మోహన్‌రావు మాట్లాడుతూ... రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు కష్ణమూర్తి, పలుగుల కమ్మన్న, ఎం.నర్సింహా, జూపల్లి రాజశేఖర్, అభివృద్ధి సంస్థ రాష్ట్ర నాయకులు బి.చంద్రమోహన్, ఎ.సుధాకర్ పాల్గొన్నారు.

అంబర్‌పేట రోడ్లన్నీ ట్రాఫిక్ మళ్లింపులే

క్షేత్రస్థాయి ఇబ్బందులను పరిశీలించకుండానే ట్రాఫిక్ మళ్లింపు

- మూసారాంబాగ్ బ్రిడ్జిపై ట్రాఫిక్ మళ్లించడంతో తప్పని సమస్య
- ఇప్పటికే అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ మళ్లింపు కష్టాలు ఎదుర్కొంటున్న వాహనదారులు
- అవగాహన లేని క్షేత్రస్థాయి ట్రాఫిక్ అధికారులు



అవస్థలు పడుతు వాహనాలను దారి మళ్లించుకుంటున్న వాహనదారులు

అంబర్‌పేట: అంబర్‌పేటలో దారులు మూసుకుపోయాయి. ప్రణాళిక లోపంతో చేపట్టిన ట్రాఫిక్ దారి మళ్లింపు చర్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా అంబర్‌పేట నడిబొడ్డున నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులతో ఇప్పటికే స్థానికులతో పాటు రాకపోకలు సాగించే వేలాది వాహనదారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. దీనికి తోడు తాజాగా మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్మాణం కోసం అలీకేఫ్ చౌరస్తాలో బ్రిడ్జిని సగం మూసి వేయంతో ఇక వాహనదారులు రాకపోకలు సాగించడానికి చుక్కలు చూస్తున్నారు.

◆ మూడు సంవత్సరాలు ట్రాఫిక్ మళ్లింపు చర్యలతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు శనివారం మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేసి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ట్రాఫిక్ మళ్లింపు చర్యల పట్ల ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ణయాలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ మళ్లింపు కోసం ఏర్పాటు చేసిన భారీకేడ్లు, సూచిక బోర్డులు

క్షేత్రస్థాయి అధికారులు విఫలం...

ఓ వైపు అంబర్‌పేట బ్రిడ్జి కోసం చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపు చర్యలు పూర్తికాకముందే మరో బ్రిడ్జి నిర్మాణం కోసం ట్రాఫిక్ మళ్లింపు చర్యలపై క్షేత్రస్థాయి అధికారులు వాస్తవ పరిస్థితులపై నివేదిక ఇవ్వడం విఫలమవుతున్నారు. కనీస అవగాహన లేకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ శాఖల మధ్య కనీసం అవగాహన లేకుండా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వచ్చే ఇబ్బందులను కనీసం పట్టించుకోకుండా ఇలాంటి చర్యలు చేపట్టారని స్థానికులు విమర్శిస్తున్నారు.

ప్రత్యామ్నాయ రోడ్లపై భారం...

శ్రీరమణ చౌరస్తా, అలీకేఫ్ చౌరస్తాల్లో చేపట్టిన ట్రాఫిక్ మళ్లింపు చర్యలతో ఉన్న చిన్నపాటి ప్రత్యామ్నాయ రోడ్లపై భారం పడుతుంది. ఇరుకుగా ఉన్న ప్రత్యామ్నాయ రోడ్లపై ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పాడుతుంది. వినాయకనగర్ చౌరస్తా, రెడ్ బిల్డింగ్ చౌరస్తా, అయ్యప్ప స్వామి ఆలయం రోడ్లు నిత్యం అన్ని వేళల రద్దీగా మారి ట్రాఫిక్ జాం అవుతుంది. దీంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అలాగే అలీకేఫ్ చౌరస్తా నుంచి గోల్నాక కొత్తబ్రిడ్జి రోడ్డు వందల వాహనాలతో నిండిపోయి స్థానికులు కాలిబాటన సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.

క్రీడలతో ఉజ్వల భవిత: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



ఇంటర్‌నేషనల్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి చేపూర్వ ప్రవల్లికను అభిందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

కాచిగూడ: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్ సాకారం అవుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్, వారాసిగూడ ప్రాంతానికి చెందిన ఇంటర్‌నేషనల్ సాఫ్ట్ బాల్ క్రీడాకారిణి చేపూర్వ ప్రవల్లిక తాను సాధించిన రికార్డులతో ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వివరించారు. ఇటీవల సౌత్ కోరియా ఇంచోన్‌లో జరిగిన ఎషియా కప్ ఉమెన్స్ సాఫ్ట్‌బాల్ చాంపియన్ షిప్–2023 పోటీల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి ఇండియా టీంకు ఎంపికైన ఏకైక క్రీడాకారిణి ప్రవల్లిక. పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటుకుంది. విద్యార్థిని ప్రవల్లిక సాధించిన విజయాలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన రాష్ట్రం, దేశానికి మంచి పురు తీసుకు రావాలని ఆకాంక్షించారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఆ దిశగా విద్యార్థులు, క్రీడాకారులు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతంరావు, ఎడెల్లి అజయ్ కుమార్, విద్యార్థిని తండ్రి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బీసీల సమస్యలు పరిష్కరించండి



దీపదాస్‌మున్షీకి వినతి పత్రం సమర్పిస్తున్న ఆళ్ల రామకృష్ణ

కాచిగూడ: తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జీ దీపదాస్ మున్షిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దీపదాస్ మున్షిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పాలనలో బీసీలు దగాపడ్డారని ఆయన ఆరోపించారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సామాజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి పరిస్థితులపై సమగ్ర పరిశీలన నివేదికను ఆమెకు అందజేశామన్నారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 26 బీసీ కులాలను రాష్ట్ర బీసీ జాబితా నుండి వివక్షాపూరితంగా తొలగించిందని, దీనివల్ల తొలగించిన 26 బీసీ కులాల విద్యార్థులు, యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టపోయారని ఆయన తెలిపారు. తొలగించిన 26 బీసీ కులాలను తిరిగి బీసీ జాబితాలో చేరుస్తామని తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో చేర్చిందని, ఇచ్చిన వాగ్దానం ప్రకారం తొలగించి 26 బీసీ కులాలలను తిరిగి బీసీ జాబితాలో వెంటనే చేర్చాలని కోరారు.

పెరియార్ స్ఫూర్తితో సామాజికోద్యమాలు



పెరియార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశంలో వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న అన్ని రకాల ఆధిపత్యాలను అంతం చేయడమే భారత సామాజిక ఉద్యమ పితామహుడు పెరియార్ రామస్వామి నాయకర్‌కు అర్పించే ఘనమైన నివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద పెరియార్ రామస్వామి నాయకర్ 50వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత పెరియార్ చిత్రపటానికి ఎస్వీకే ట్రస్ట్ కార్యదర్శి ఎస్.వినయకుమార్, టీపీఎస్‌కే రాష్ట్ర కన్వీనర్ జి.రాములుతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పెరియార్ స్ఫూర్తి భౌతిక వాద దృక్పథం దక్షిణ భారతదేశమంతటా వ్యాపించిందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ సర్కార్ మూఢ విశ్వాసాలను పెంచి పోషించడం ద్వారా మత ఛాందస భావాలను రెచ్చగొట్టి మనుషులను మట్టి బొమ్మల్లా మార్చే కుట్ర చేస్తుందన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పదం లేకుండా ప్రశ్నించే చైతన్యం ఉండదన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, టిటిన్ సీఈవో సుందర్, కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.బాలపీరు బి.సుబ్బారావు, బి.పవన్, ఎస్వీకే నేతలు ఎన్.సోమయ్య, శంకర్, కృష్ణ, ప్రసాద్, జగదీష్, వెంకన్న, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దోహదం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు వినోద్‌రెడ్డి

హిమాయత్‌నగర్: చెడుపై మంచి విజయం సాధించడమే క్రిస్మస్ పండుగ ముఖ్య ఉద్దేశమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు జి.వినోద్ రెడ్డి అన్నారు. ఆదివారం నారాయణగూడ వైఎంసీఏలోని బాపిస్ట్ చర్చిలో టీపీసీసీ మాజీ జాయింట్ సెక్రటరీ అయూబ్ ఖురేషీ, పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి క్రిస్మస్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాప్టిస్ట్ చర్చి పాస్టర్‌తో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం వినోద్ రెడ్డి మాట్లాడుతూ... కుల, మతాలకు అతీతంగా క్రిస్మస్ పండుగ జరుపుకోవాలన్నారు. ప్రపంచ శాంతి కోసం ఏసు ప్రభు గొప్ప సందేశాన్ని ఇచ్చారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నయీమ్, నాయకులు బొట్టు ప్రదీప్, జహీరుద్దీన్, ఇర్ఫాన్ ఖాన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సురేష్‌ను సన్మానించిన మంత్రి సీతక్క



చిక్కడపల్లి: విద్యార్థి సంఘం నేత, గాయకులు, చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో పోటీ పరీక్షల కోసం సన్నద్ధం అవుతున్న బచ్చలకూర సురేష్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం తన ఛాంబర్‌లో సన్మానించారు. సీతక్క జీవిత చరిత్రను రచించిన సురేష్ ఆ రచనను వీడియోగా తీయనున్నట్లు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా వీడియో చిత్రీకరణను ప్రారంభించారు. అనంతరం సురేష్‌ను మంత్రి సీతక్క సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు



నల్లకుంట: టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జిగా నియమితులైన దీపదాస్ మున్షిని ఆదివారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి, ఖైరతాబాద్ కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత సి.ధనార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మకానికి వర్సిటీ డైరీలు, కేలండర్లు

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో 2024 నూతన సంవత్సరం డైరీలు, క్యాలండర్లను జనవరి 1 నుంచి విక్రయించనున్నారు. ఓయూ క్యాంపస్‌తో పాటు అనుబంధ, ప్రైవేటు కాలేజీల విద్యార్థులు, అధ్యాపకులు, ఇతరులకు విక్రయించనున్నారు. ఎగ్జిక్యూటివ్ డైరీకి రూ.500, సాధారణ డైరీకి రూ .100, క్యాలండర్‌కు రూ.130గా ధర నిర్ణయించారు. ఎగ్జిక్యూటివ్ డైరీకి ముందుగా ఆర్డర్ ఇవ్వా లని ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొ.రాములు తెలిపారు.

పర్యావరణ సమస్యలపై అవగాహనకు కృషి

హిమాయత్‌నగర్: పర్యావరణ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం చేసేందుకు ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి చేస్తున్నదని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్.భద్ర అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ యూఎస్‌ఏ చైర్మన్, ప్రపంచ పర్యావరణ సంస్థ చీఫ్ అడ్వైజర్ డాక్టర్ హరి ఇప్పనపల్లి సూచనల మేరకు ఇటీవల దుబాయ్‌లో ప్రీమియర్ ఇన్ దుబాయ్ ఇన్వెస్టిమెంట్ పార్క్ హోటల్లో ప్రపంచ పర్యావరణ సంస్థ కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు ఆదివారం నారాయణగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై పోస్టర్‌ను సంస్థ ప్రతినిధులతో కలిసి విడుదల చేశారు. నికెల్, ప్రశాంత్, రాజేష్ గౌడ్, చందు, కలారాజ్, శ్రీనివాస్, రెజ్వాన్ అహ్మద్, రచ్చ రాము, తదితరులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించామని తెలిపారు.

జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపులకు సీట్లు కేటాయించాలి



మాట్లాడుతున్న డాక్టర్ కొండ దేవయ్య

కాచిగూడ: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన మున్నూరు కాపులకు సీట్లు కేటాయించిన పార్టీలకే మున్నూరు కాపుల మద్దతు ఉంటుందని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య అన్నారు. ఆదివారం నారాయణగూడలోని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం గ్రేటర్ హైదరబాద్ అధ్యక్షుడు ఆర్‌వి మహేందర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డివిజన్ స్థాయిలో సంఘం కమిటీలను, అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేసి సంఘ బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం బలపడితేనే వివిధ పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ చేసే మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకోగలుగుతామని అన్నారు. అందువల్ల ముందుగా సంఘాన్ని మరింత పటిష్టవంతం చేయాలని అన్నారు. త్వరలోనే వివిధ రాజకీయ పార్టీల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులను, నేతలను కలిసి మున్నూరుకాపులకు అధిక సంఖ్యలో సీట్లు వచ్చేలా పార్టీలపై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహిళా సంఘం అధ్యక్షురాలు బండారి లత, సంఘం నేతలు రాజబాబు, బాలకృష్ణ, బొశెట్టి నర్సింగరావు, దేశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సత్కరిస్తున్న అచ్చుతరెడ్డి మార్గ్ వాసులు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన ముఠా గోపాల్‌ను అడిక్‌మెట్ డివిజన్ అచ్చుతరెడ్డి మార్గ్ రెసిడెన్షియల్స్ ఆదివారం ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శాలువాలు వేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అచ్చుతరెడ్డి మార్గ్‌లో సీసీ రోడ్డు నిర్మాణం చేసి గతంలో స్థానికులు పడుతున్న ఇబ్బందులను తొలగించారని భవిష్యత్తులో కూడా తమకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైన పరిష్కరించాలని రెసిడెన్షియల్స్ వాసులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జిల్లా భిక్షపతి, సురేష్, నాగరాజు, లక్ష్మణ్, భార్గవ్, భవన్, ప్రేమలతరెడ్డి, అనురాధా, జగదీష్, టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గంలోని క్రైస్తవులకు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవులు ప్రశాంత వాతావరణంలో భక్తిభావంతో పండగ జరుపుకోవాలని కోరారు.

నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ



కాచిగూడ: అఖిల భారత పద్మశాలీ ఇంజినీర్స్ విభాగ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్, డైరీ–2024ని ఆదివారం నారాయణగూడ పద్మశాలీ భవన్‌లో సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పుట్ట పాండురంగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, మాజీ మంత్రి ఎల్.రమణ ఆవిష్కరించారు. అఖిల భారత పద్మశాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీధర్ ఎన్.సుంకుర్‌వార్, జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్‌కు ముస్తాబైన చర్చీలు



ఇంటి అలంకరణ సామగ్రిని కొనుగోలు చేస్తున్న క్రైస్తవులు

ముషీరాబాద్: క్రిస్మస్ పండుగకు ముషీరాబాద్ నియోజకవర్గంలోని చర్చీలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. వాటిని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. చర్చీల ప్రాంగణాలను స్టార్, క్రిస్మస్ ట్రీ, శాంతాక్లాజ్ బొమ్మలతో అలంకరించారు. రాంనగర్ ప్రేయర్‌పేవర్ చర్చి, బాప్టిస్ట్ చర్చి, ప్రార్థన వీరుల చర్చి, యునైటెడ్ ఫెలోషిప్ చర్చి, ఎంబీ చర్చి, హెబ్రోన్‌చర్చి తదితర చర్చిలు సామూహిక ప్రార్థనలకు సిద్ధమయ్యాయి. బైబిల్‌లోని దైవ సందేశాన్ని క్రైస్తవులకు వినిపించేందుకు చర్చి పాస్టర్ రెవరెండ్‌లు ఏర్పాటు చేశారు.

పండుగ సామగ్రి కొనుగోళ్లతో సందడి...

క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు క్రైస్తవులు తమ ఇండ్లను అందంగా ముస్తాబు చేసేందుకు మార్కెట్‌లో లభించే వివిధ రకాల వస్తువులను పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో మార్కెట్‌లోని పలు షాపులు, ప్రధాన కూడళ్ల వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసి దుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. క్రైస్తవులు ప్రతి ఇంటికీ క్రిస్మస్ స్టార్‌లను కట్టి అలంకరించారు.



బాకారం వెస్లీ చర్చి



విద్యుత్ దీపాలతో ముస్తాబైన రాంనగర్ ప్రేయర్‌పవర్ చర్చి